# క్రైస్తవ మతంలోకి మారిన భారతదేశంలోని షెడ్యూల్డు కులాల సామాజిక వర్గానికి చెందిన సభ్యులకు షెడ్యూల్డు కులాల హోదాను కల్పించడానికి భారత రాజ్యాంగాన్ని సవరించమని భారత ప్రభుత్వాన్ని కోరుట.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తీర్మానం**

**తేదీ: 24-03-2023**

1. షెడ్యూల్డు కులాల వారు క్రైస్తవ మతంలోకి మారిన తరువాత కూడా అంటరానితనం మరియు ఇతర ఆర్థిక మరియు సామాజిక వెనుకబాటుతనంతో సహా నిస్సహాయతలతోనే ఉన్నారు. అందుచేత, రాజ్యాంగ (షెడ్యూల్డు కులం) ఉత్తరువులో పేర్కొనబడిన ఇతర షెడ్యూల్డు కులాలకు లభ్యంగా ఉన్న ప్రయోజనాలను వారు పొందగలిగేలా వీలుకల్పించడానికి వారిని షెడ్యూల్డు కులాలలోకి చేర్చడం కోసం బలమైన, చట్టబద్ధమైన ప్రాతిపదిక ఉండాలి.

2. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్‌చే మంజూరు చేసిన ఆర్థిక సహాయ పథకాలతో సహా 30-08-1977 తేదీగల సాంఘిక సంక్షేమ (బి2) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.341 ద్వారా క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డు కులాల వారికి హిందుత్వ షెడ్యూల్డు కులాలకు లభ్యంగా ఉన్న కొన్ని శాసనయేతర రాయితీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తున్నది.

3. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అభివృద్ధికి తన సమ్మిళిత విధానం ద్వారా సంతృప్త ప్రాతిపదికన సమాజంలోని అన్ని వర్గాలకు నవరత్నాల పథకాలను అమలు చేస్తున్నది.

4. అయితే, క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డు కులాల వ్యక్తులు సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ వివక్షను ఎదుర్కొంటున్నారని మరియు సిక్కు మతం మరియు బౌద్ధ మతంలోకి మారిన వారితో సమానంగా పరిగణించేందుకు వారు అర్హులని, క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డు కులాల వారిని షెడ్యూల్డు కులాల వారీగా పరిగణించడానికి అర్హులుగా చేయడానికి, రాజ్యాంగ సవరణ కోసం భారత ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ప్రభుత్వానికి అనేక విజ్ఞాపనలు అందాయి.

5. హిందూ మతానికి చెందిన షెడ్యూల్డు కులాలు మరియు క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డు కులాలు సామాజిక ఆర్థిక పరిస్థితులు ఒకేలా ఉన్నాయని, గ్రామాల పొలిమేరలలో ఒకే పరిధిలో సమాంతరంగా నివసిస్తున్నందున వారు ఒకే సంప్రదాయాలను మరియు ఆచారాలను అనుసరిస్తారని మరియు సమాజంలో అవమానాలు, వివక్షకు గురవుతారని మరియు ఒక వ్యక్తి ఒక లేదా మరొక మతంలోకి మారడం ద్వారా వీటిలో ఏదీ మారదని, అంతేకాకుండా, ఒక వ్యక్తి ఏ మతాన్ని ఆచరించాలి అనేది అది ఒక వ్యక్తి యొక్క ఎంపిక అని, అది కుల నిర్ధారణపై ఎటువంటి ప్రభావం చూపకూడదనేది ప్రభుత్వ అభిప్రాయంగా ఉంది.

6. పైన పేర్కొన్న పరిశీలనల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది :

హిందూ మతానికి చెందిన షెడ్యూల్డు కులాలు మరియు క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డు కులాలు సామాజిక ఆర్థిక పరిస్థితులు ఒకేలా ఉన్నాయని, గ్రామాల పొలిమేరలలో ఒకే పరిధిలో సమాంతరంగా నివసిస్తున్నందున వారు ఒకే సంప్రదాయాలను మరియు ఆచారాలను అనుసరిస్తారని మరియు సమాజంలో అవమానాలు, వివక్షకు గురవుతారని మరియు ఒక వ్యక్తి ఒక లేదా మరొక మతంలోకి మారడం ద్వారా వీటిలో ఏదీ మారదని, అంతేకాకుండా ఒక వ్యక్తి ఏ మతాన్ని ఆచరించాలి అనేది అది ఒక వ్యక్తి యొక్క ఎంపిక అని, అది కుల నిర్ధారణపై ఎటువంటి ప్రభావం చూపకూడదు.

ఇతర షెడ్యూల్డు కులాల వారి మాదిరిగా అవే హక్కులు రక్షణ మరియు ప్రయోజనాలను పొందగలగడానికి వీలుగా క్రైస్తవ మతంలోకి మారిన భారతదేశంలోని షెడ్యూల్డు కులాల వర్గ సభ్యులకు షెడ్యూల్డు కులాల హోదాను కల్పించడానికి భారత రాజ్యాంగాన్ని సవరించే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరడమయింది.

మేరుగు నాగార్జున

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి